5. [1]దురిత వితతి దూరా - నమ్మిన - దురితుల స్నేహితుఁడా = నిరతము మమ్మును - నీ కృప లోపల - నిలకడగాఁ బెంచు ॥యేసు॥

6. నోరు నిండ నెదలో - నీ కృప - ప్రేరేపణఁగలిగి = సారెకు వేఁడెద - [2]ముర్వికి రక్షణ - కారకుఁడా నిన్ను ॥యేసు॥

- గొల్లపల్లి నతానియేలు

## 171 యేసుని గొప్ప ప్రేమ

రా - ముఖారి తా - త్రిపుట

యేసూ నన్ను ప్రేమించినావు - పాపినైన - నన్ను ప్రేమించినావు॥

1. నన్ను ప్రేమింపమా - నవరూప మెత్తి దా - నముగా జీవము సిల్వపై - నిచ్చి = కన్న తలిదండ్రుల - యన్నదమ్ముల ప్రేమ - కన్న మించిన ప్రేమతో ॥యేసూ॥

2. తల్లి గర్భమున నే - ధరియింపఁబడి నపుడే - దురితుండనై యుంటిని - నా = వల్లఁజేయఁబడెడు - నెల్ల కార్యము లెప్పు - దేహ్యంబులై యుండఁగ ॥యేసూ॥

3. మంచి నాలోఁ పుట్ట - దంచు నీ వెరిఁగి నన్ - మించఁ బ్రేమించి నావు - ఆహా = యెంచ శక్యముగాని - మంచి నాలోఁ బెంచ - నెంచి ప్రేమించినావు ॥యేసూ॥

4. నన్నుఁ బ్రేమింప నీ - కున్న కష్టము లన్ని - మున్నె తెలిసియుంటివి - తెలిసి = నన్నుఁ బ్రేమింప నీ - కున్న కారణమేమో - యన్నా తెలియదు చిత్రము ॥యేసూ॥

5. నా వంటి నరుఁ డొకఁడు - నన్నుఁ బ్రేమించిన - నావలన ఫలముఁ గోరు - ఆహా - నీవంటి పుణ్యునికి - నా వంటి పాపితో - కేవలంబేమి లేక ॥యేసూ॥

- బేతాళ జాన్

[1]పాపసమూహమున దూరమైనవాఁడా. [2]భూలోకమునకు



## 172 యేసే మన సమస్తము

రా - నవరోజు తా - ఆది

యేసుక్రీస్తు దొరికె నేని - యేమికొదువింకేమి భయము = [1]దోసకారి జనుల కెంతోఁ - [2]గ్రాసమవునా యేసు పేరు ॥యేసు॥

1. తల్లిదండ్రులకన్న చాలాఁ దన ప్రేమ మనమీద = నెల్లకాలమందు నుంచు - యేసుఁడే మా తండ్రియౌను ॥యేసు॥

2. వల్లగాని వశములేని - యెల్ల మేళ్లన్నిటి నెల్లపుడు = [3]కొల్లగా మన కిచ్చెడి దేవ - కొమరుఁడే వేరెవరు లేరు ॥యేసు॥

3. [4]దండియైన గండములు - మెండుగాను మముఁజుట్టిన = తండ్రివలె మా దరికి వచ్చి - గండములను గదిమిఁ బ్రోచున్ ॥యేసు॥

4. సత్యము మార్గముతానె - నిత్యజీవమింకా తానే = [5]భ్రుత్యుల మనకీయ మోక్షము - భువిని రక్తమంత గార్చె ॥యేసు॥

5. ఎన్నరాని పాపాత్ముల = కన్నులారా కనికరించి = పున్నెమైన తన ప్రాణము- [6]భువిని బలిపెట్టినాఁడు ॥యేసు॥

6. [7]ఒడలు నిండా గాయములతో - [8]నదరు చుండమరల లేచి = [9]వెడలి పరమందునుండి - [10]వేడుకలు మాకంపినాఁడు ॥యేసు॥

7. ఆశతోడఁ తన్ను నమ్ము - యాత్మలకు దర్శనమిచ్చెడి - యేసుతో నింకెవరు సాటి - లేశమైనా లేరుసుండీ ॥యేసు॥

- గొల్లపల్లి నతానియేలు

## 173 యేసుని ప్రేమ స్మరణ

రా - శంకరాభరణము తా - ఆది

యేసుని ప్రేమను - నేమారకను - నెప్పుడు దలఁచవే యో మనసా = వాసిగ నాతని - వరనామంబును - వదలక పొగడవె యో మనసా॥

[1]పాపజనులు. [2]ఆహారము. [3]విస్తారముగా. [4]గొప్ప. [5]వకులునే. [6]భూమియందు. [7]శరీరము. [8]ప్రకాశించు. [9]బైలుదేరి. [10]సంతోషములు.